# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES









రాయపర్తిలో రూరల్‌మార్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ ప్రావీణ్య

# మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- సీఎం కేసీఆర్ పాలనలో వారిలో నూతన చైతన్యం
- మెగా టెక్స్‌టైల్ పార్కులో 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- కాంగ్రెస్ హామీలను ప్రజలు విశ్వసించరు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి
- స్వర్ణభారతి మండల సమాఖ్య 14వ వార్షిక మహాసభకు హాజరు
- రూ.10 కోట్లతో ఆరు లైన్‌లకు ఎన్‌హెచ్ విస్తరణ, రూ.3 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన
- మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ
- లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు అందజేత
- హాజరైన వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

12

*రూరల్ ఏరియా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర సర్కారు కృషి చేస్తున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి రాయపర్తిలో జరిగిన స్వర్ణభారతి మండల సమాఖ్య 14వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. పలు మహిళా సంఘాలకు రూ.43 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో బస్టాండ్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన రూరల్ మార్టును ప్రారంభించారు. రూ.10 కోట్లతో ఆరు లైన్‌లకు ఎన్‌హెచ్ విస్తరణ, రూ.3 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ఆయా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడామని పేర్కొన్నారు.* **- వర్ధన్నపేట, సెప్టెంబర్ 30**

# దళితబంధు 2.0

- వరంగల్ జిల్లాలో రెండో విడుత ప్రక్రియ వేగవంతం
- యూనిట్ల కోసం కొనసాగుతున్న లబ్ధిదారుల ఎంపిక
- కొన్ని మండలాలు, డివిజన్లలో పూర్తి
- ఒక్కో లబ్ధిదారు ఖాతాలో రూ.10 లక్షల చొప్పున జమ
- ఇప్పటికే ప్రారంభమైన యూనిట్ల మంజూరు పత్రాల పంపిణీ
- నేటి నుంచి లబ్ధిదారులకు అవగాహన సదస్సులు

2






సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం, పక్కన కలెక్టర్, మేయర్, కుడా చైర్మన్

# కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- 6న నగరానికి మంత్రి రామన్న
- పోలీస్ భరోసా కేంద్రం, డిజిటల్ లైబ్రరీ, ఐటీ టవర్స్, ఆరు జంక్షన్ల ప్రారంభం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- కుడా కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం

10

# ప్రతి ఎకరా సాగులోకి..



గుండ్లసాగర్ పైపులైన్ వద్ద ఉప్పొంగుతున్న గంగమ్మకు నమస్కరిస్తున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

10

- సీఎం కేసీఆర్ కృషితో పచ్చబడుతున్న మెట్ట ప్రాంతాలు
- తెలంగాణలో పడావు భూములన్నీ సస్యశ్యామలం
- రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా
- గుండ్లసాగర్ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల
- వేలేరు, లోక్యాతండా, మిరప కుంట తండా, ఎర్రబెల్లి గ్రామాలకు సాగునీరు
- మండల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధుల హర్షం


